01ATP18F_01ATP18F.qxd 18-09-2024 PM 11:24 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 19 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# అనంత వైద్య కళాశాలలో 200కు చేరిన ఎంబిబిఎస్ సీట్లు

- అనంత వైద్య కళాశాలకు 50 సీట్లను పెంచుతూ ఎన్ఎంసి ఉత్తర్వులు
- వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు ప్రత్యేక చొరవతో 50 సీట్ల పెంపుదల
- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు కృషికి కృతజ్ఞతతో శాలువా జ్ఞాపికతో సన్మానించిన ఎన్ఎంసి కమిటీ సభ్యులు

ప్రిన్సిపాల్ ఎస్.మాణిక్యరావును సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ఎంబిబిఎస్ సీట్లను 150 నుంచి అదనంగా మరో 50సీట్లుకి పెంచుతూ ఎన్ఎంసి ఉత్తర్వులను మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావును మెయిల్ ద్వారా తెలిపారు. మరో 50 అదనపు సీట్లు పెరగడంతో ఇప్పుడు అనంత వైద్య కళాశాల 200 ఎంబిబిఎస్ సీట్లకు చేరింది. ఈ విద్యా సంవత్సరం 2024 నుంచే 200 ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు తెలిపారు. దీంతో దశాబ్ద క ఆలంగా అనంత వైద్య కళాశాల ఎదురు చూస్తున్న కల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు ప్రత్యేక చొరవతో నెరవేరిందని, విద్యార్థులకు ఆధునికరించిన సెమినార్ హాల్లు, అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మెర్టాలిటీ రివ్యూ మీటింగ్స్, క్రీడల కోసం ప్రత్యేక సౌకర్యాలు, హాస్టల్స్‌లో వసతి సౌకర్యాలు మెరుగుదలతో చెట్ల పెంపు సాధ్యమైందని కృతజ్ఞతతో ఎన్ఎంసి కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావును తన ఛాంబర్‌లో శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఎన్ఎంసి సభ్యులు మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలుగా 200 సీట్ల కోసం ప్రయత్నించిన అది సఫలీకృతం కాలేదని, ఈ సారి మా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యారావు ప్రత్యేక శ్రద్ధతో, నిరంతరం మాలో స్ఫూర్తి నింపుతూ, చక్కని సమన్వయంతో, మా కమిటీని ఢిల్లీ వరకు తీసుకెళ్లి మరి 50 సీట్ల పెరగడంలో అత్యంత దోహదపడ్డారన్నారు.

# ఆన్‌లైన్ ద్వారానే ఉచిత ఇసుక దరఖాస్తు, పంపిణీ

- ఇసుక రీచుల వద్ద రాత్రిళ్ళు బస చేస్తే చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచిత ఇసుక సరఫరాకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు, పంపిణీ చేపట్టడం జరుగుతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలియజేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా ఇసుక ఆన్‌లైన్ దరఖాస్తు విధానంపై సమన్వయ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంయక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, అడిషనల్ ఎస్పి శ్రీనివాసులు, మైనింగ్ మరియు జియాలజీ అధికారి రామ్మోహన్ తదితరులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ఉచిత ఇసుక కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, పూర్తి పారదర్శకత, జవాబుదారి తనంతో ఉచిత ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆన్‌లైన్‌లో లారీ యజమానులు తమ బండి నెంబర్‌ను రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని, వ్యక్తిగతంగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాయాలలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్‌లకు శిక్షణ అందించడంజరిగిందని, వారి ద్వారా ఇతర శాఖల సిబ్బందికి, నూతన విధానంపై శిక్షణ అందించడం జరుతుందన్నారు. ఇసుకరీచ్‌లు స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమెరాలు, ఫస్ట్‌ఏయిడ్ బాక్స్, మంచినీరు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్టాక్ యార్డు నందు పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు ఉండాలని, లోడింగ్‌పాయింట్ దగ్గర వెహికల్స్ ఎక్కువగాఉండకూడదని, ప్రతిరోజూ ఉదయం 06 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు లోడింగ్ ఉంటుందని, రోజుకు 60 వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లోని పెద్ద చిగుళ్ళరేవు, చిన్నచిగుళ్ళరేవు, రేపటి నుండి ఇసుక స్టాక్ యార్డు నుండి వినియోగదారులకు ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందులలోని పిబిసి డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్, జలవనరుల శాఖ రాజశేఖర్, జలనవరుల శాఖ ప్రతినిధి ఎం.మల్లికార్జున రావు, సేబ్ ప్రతినిధి కన్నయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి ఇక్బాల్, పర్యావరణ అధికారి కిసోర్ రెడ్డి, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్‌డిఓ వెంకట శివసాయి రెడ్డి, హిందూపురం ఆర్‌టిఓ కరుణసాగర్ రెడ్డి –, కదిరి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, డిఎస్‌పిలు, సిఐలు, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

**స్వచ్ఛత హీ సేవలో అందరూ భాగస్వాములు కావాలి**

సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02వ తేది వరకు చేపట్టే స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు దిశ దశ నిర్దేశాలు జారీ చేశారు. స్వచ్ఛత హీ సేవ లక్ష్యాలను 100 శాతం సాధించేందుకు సంబంధిత అధికారులు, స్వచ్ఛధ సేవా ప్రతినిధులు, ప్రజలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. వినతులు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా వేగవంతంగా పరిష్కరించాలని, ప్రతి రోజు ఆయా శాఖల హెచ్ఓడిలు దరఖాస్తులు పరిశీలించి ఆ వినతులను 24 గంటల్లో పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని, డిఎంహెచ్ఓ, పంచాయతీరాజ్,మున్సిపాలిటీ, ఆరోగ్యశాఖలు సమన్వయంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. బిఎల్ఓలు ఫారం 6,7,8 ఇంటింటికి వెళ్ళి సక్రమంగా నమోదు చేస్తున్నారా? లేదా? సంబంధిత తహశీల్దార్, ఆర్‌డిఓలు పర్యవేక్షణ చేయాలని, ఫారం 06లో పెండింగ్‌లో ఉన్నవి 3084, ఫారం 07 పెండింగ్‌లో ఉన్నవి 1869, ఫారం08లో 4126 పెండింగ్‌లోఉన్నట్లు తెలిపారు. నమోదు ప్రక్రియెలాంటి తప్పులు లేకుండా నిర్వహజంచాలని సూచించారు.

# 8.20లక్షల డిడిని సీఎంకు అందించిన కాలవ

డిడిని సీఎం చం ద్రబాబుకు అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ

వరద బాధితులకు జీన్స్ ఫ్యాట్లు అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి రాయదుర్గం నియోజకవర్గంకు చెందిన పలువురు దాతలు ముందుకు వచ్చా రని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ నేప థ్యంలో బుధవారం గార్మెంట్స్ అసోసియేషన్ రూ.3లక్షలను డిడి రూపాంలో సీఎం సహాయ నిధికి అందించిందన్నారు. అలా గే వారితో పాటు పలువురు పరిశ్రమల యజమానులు కూడా సహాయం అందించారన్నారు. రాయదుర్గం నియోజ కవర్గం తరు పున ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడికి బుధవారం మధ్యాహ్నం రూ.8.20లక్షల డిడిల రూపంలో అంద జేశారు. ఈ కార్యక్రమంలలో రాయదుర్గం గార్మెంట్స్ అసో సియేషన్ అధ్యక్షుడు టంకశాల హనుమంతు, కేబి మురళికృష్ణ, బిసా శ్రీని వాసులు, జి. నాగేంద్రప్రసాద్, మంత శ్రీనివాసులు పాల్గొన్నారు.

**ఐదు వేల జీన్స్ ఫ్యాట్లు పంపిణీ**

రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ వరద బాధితులకు అందించిన ఐదు వేల జీన్స్ ఫ్యాట్లను బుధవారం ఉదయం విజయవాడలోని సింగ్‌నగర్‌లో వరద బాధితులకు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీని వాసులు మరియు గార్మెంట్స్ అ సోసియేషన్ అధ్యక్షుడు టంక శాల హనుమంతు వారి చేతుల మీదుగా వరద బాధితులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒకఱ్ఱి వరద బాధి తు లకు సహాయం అందించాలని కోరారు. చాలా మంది వరదల వల్ల నిరాశ్ర యులుగా మారారని వారికి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అదుకు న్నాడన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు సిప్లాన్ డ్రగ్స్ 10 లక్షల విరాళం

చంద్రబాబునాయుడుకు చెక్కును అందజేస్తున్న అనంతయ్య, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితు లకు సిప్లాన్ డ్రగ్స్ అధినేత అనంతయ్య భారీ విరాళం ప్రకటి ంచారు. ముఖ్యమంత్రి చంద్రబా బుని కలిసి 10 లక్షల రూపా యల చెక్‌ను అందజేశారు. విజయవాడలో మంత్రి పయ్యా వుల కేశవ్, అర్బ న్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. పది లక్షల రూపాయలకు చెక్ ముఖ్యమంత్రి అందించగా, అనం త య్య దాతృత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. కష్టాల్లో ఉన్న ప్రజల కోసం స్పందించారని అనంతయ్యతో చంద్రబాబు అన్నారు. మరోవైపు మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతయ్య ప్రజలకు సాయం చేయడంలో ఎప్పుడూ ముందుం టారన్నారు. ఇప్పుడు విజయవా డలో వరద బాధితుల కష్టాలు చూసి స్పంది ంచినందుకు ప్రత్యే కంగా కృతజ్ఞ తలు తెలి పారు. సిప్లాన్ డ్రగ్స్ అధినేత అనంత య్య మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలతో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సిప్లాన్ తన వంతుగా స్పందిస్తుం దన్నారు.

# స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి మాధవి బదిలీ

- నూతన డిఐజిగా పి.విజయలక్ష్మి నియామకం - జీవోను విడుదల చేసిన ప్రభుత్వం

**అనంతపురం న్యూటౌన్,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ఉద్యోగుల బదిలీల్లో భాగంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన డిఐజి బదిలీల్లో అనంతపురం డిఐజిగా పనిచేస్తున్న ఎన్,మాధవిని ఏలూరు జిల్లాకు బదిలీ చేస్తూ బుధవారం సాయంత్రం ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. నూతన డిజిఐగా విజయనగరం జిల్లాలో పనిచేస్తున్న డిఐజి పి.విజయలక్ష్మిని నియమించారు. నూతన డిఐజి త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

**జిల్లా ఆడిట్ డీఆర్‌గా బి.శ్రీనివాసులు :**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా మార్కెట్ వాల్యువ్ అండ్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్‌గా పోస్టు గత కొంత కాలంగా ఖాళీగా వుంది. ఆ స్థానంలోకి వెయిటింగ్‌లో ఉన్న బి.శ్రీనివాసులను నియమిస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. నూతన డీఆర్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. అనంతపురం జిల్లా డీఆర్‌గా పనిచేస్తున్న జి.భార్గవ్‌ను అదే స్థానంలోనే కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం జీవోలో పేర్కొంది.

డిఐజి ఎన్.మాధవి

# ప్రభుత్వ కార్యాలయాల్లో పెరిగిపోతున్న అవినీతి అధికారులు..!

జూలై 15న ఏసీబీకు పట్టుబడిన వజ్రకరూరు తహశీల్దార్ మహమ్మద్ రఫీ

సెప్టెంబర్ 17న ఏసీబీకు పట్టుబడిన కూడేరు ఎంఈఓ చంద్రశేఖర్

**-నియోజకవర్గంలో 2 నెలల వ్యవధిలో ఏసీబీకు చిక్కిన ఇద్దరు అధికారులు**
**-జూలై 15న వజ్రకరూరు తహశీల్దార్, ఈనెల 17న కూడేరు ఎంఈఓ**
**-విద్యాశాఖలో లక్షల రూపాయల అక్రమార్జనపై విస్తుపోతున్న సామాన్యులు**
**-దొరికిన వారే దొంగ..దొరక్కుండా దొరల్లాగా తిరుగున్నవారు ఎందరో..**

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

*ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి అధికారుల సంఖ్య పెరిగిపోతోంది. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలను కొందరు అధికారులు జలగల్లా పట్టిపీడిస్తున్నారు. న్యాయబద్ధమైన పనులు సైతం పూర్తి చేయకుండా నిబంధల పేరుతో వేదింపులకు గురిచేసి వేలు, లక్షలాది రూపాయలను దర్జాగా దోచుకుంటున్నారు. చేసేదేమీలేక, ఏసీబీను ఎలా ఆశ్రయించాలో సరైన అవగాహనలేక అనేక మంది సామాన్యులు అవినీతి అధికారులకు వారు డిమాండ్ మేరకు లంచం సొమ్మును ముట్టజెప్పి పనులు చేయించుకొంటున్నారు. నూటికి 99శాతానికిపైగా అవినీతి అధికారులు దర్జాగా లంచం సొమ్ముతో విలాసవంతమైన జీవితాలను గడుపుతుంటే అప్పుడప్పుడు ఒకరిద్దరు మాత్రం ఏసీబీ వలలో చిచ్చుకొని ఉద్యోగాలు కోల్పోయి జైలుకు వెళుతున్నారు. దొరికిన వాడు దొంగవుతుంటే ఎవరికీ దొరక్కుండా అనేక మంది దొంగలు దొరల్లా తిరుగుతున్నారు. వివరాల్లోకి వెళితే...*

ఉరవకొండ నియోజకవర్గంలో కేవలం 2 నెలల వ్యవధిలోనే ఇద్దరు అధికారులు అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ)కు చిక్కారు. జూలై 15న వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీ భూమి మ్యుటేషన్ సమస్య పరిష్కారం కోసం రైతు నుండి 65వేల రూపాయలు ఫోన్ పే ద్వారా లంచం తీసుకొని ఏసీబీకు పట్టుబడ్డాడు. మంగళవారం (ఈనెల 17న) కూడేరు మండల విద్యాధికారి చంద్రశేఖర్ ఒక ప్రైవేటు పాఠశాల యాజమాన్యం నుండి 2 లక్షల రూపాయలు లంచం తీసుకొంటూ రెడ్ హా ండెడ్‌గా పట్టుబడ్డాడు. మండల విద్యాధికారి ఇంత పెద్దమొత్తంలో లంచం తీసుకొంటూ పట్టుబడిన కేసులు అరుదు కాగా చంద్రశేఖర్ 2 లక్షల రూపాయలు తీసుకొంటూ పట్టుబడటం రాష్ట్రంలోనే సంచలనం రేకెత్తించింది.

సాధారణంగా నిత్యం ప్రజల్లో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగించే రెవిన్యూ, రిజిస్ట్రేషన్, పోలీస్, విద్యుత్ శాఖల్లోనే ఎక్కువగా అవినీతి అధికారులు ఏసీబీలకు పట్టుబడటం జరుగుతూ వస్తోంది. అయితే ఒక మండల విద్యాశాఖ అధికారి 2 లక్షల రూపాయలు లంచం తీసుకొంటూ ఏసీబీకు చిక్కడంతో విద్యాశాఖలో ఇంత పెద్దఎత్తున అవినీతి జరుగుతోందా అని ప్రజలు ముక్కును వేలేసుకొంటున్నారు.

**ఇష్టారాజ్యంగా దోపిడి చేస్తున్న కొందరు ఎంఈఓలు**

8 నుంచి దాదాపు 10 సంవత్సరాలుగా ఒకే మండలంలో విద్యాధికారులుగా విధులు నిర్వహిస్తున్న కొందరు ఎంఈఓలు ఇష్టారాజ్యంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ లక్షలు, కోట్ల రూపాయలు అక్రమంగా సంపాధిస్తున్నారని ఆరోపణలున్నాయి. విద్యార్థి సంఘాలు వివిధ సమస్యలపై ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ముందు ఆందోళన చేసినా, పత్రికల్లో ఫీజుల వసూళ్లు, అక్రమ అడ్మిషన్లపై వార్తలు వస్తే చాలా కొందరు ఎంఈఓల పంట పడుతోందని చెప్పవచ్చు. విద్యార్థి సంఘాలు, పత్రికలను అడ్డుపెట్టుకొని మీ పాఠశాలపై పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయని పై అధికారులు విచారణ నివేదికలు అడుగుతున్నారు..నేను వాస్తవాలు రాస్తే మీ పాఠశాలలు మూతపడక తప్పదని బెదిరిస్తూ కొందరు ఎంఈఓలు వేలు, లక్షలాది రూపాయలు దోచుకొంటున్నారు. అంతే కాకుండా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులతో అంటకాగుతూ తమను ఎవరూ ప్రశ్ నించకుండా, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా జాగ్రత్త పడుతున్నారు. మరికొందరు కులాలను అడ్డుపెట్టుకొని కొందరు కుల సంఘాల నాయకులను పెంచి పోషిస్తూ అడ్డూ అదుపు లేకుండా దోచుకొంటున్నారని ఆరోపణలున్నాయి.

**కల్పతరువుగా మారుతున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు:**

అవినీతి ఎంఈఓలకు అక్రమాలకు పాల్పడుతున్న, నిబంధనలు అతీక్రమిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు కల్పతరువుగా మారుతున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలను నిబంధనల మేరకు తనిఖీలు చేసి విద్యాహక్కు చట్టం, ఫీజుల నియంత్రణ చట్టాలు అమలు అవుతున్నాయా, నిర్వహణపై ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికలు ఇవ్వాల్సి ఉండగా కొందరు అవినీతి ఎంఈఓలు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్రమాలు జరుగుతున్నా దాచి పెట్టి అంతా బాగుందని నివేదికలు పంపుతూ ఆయా విద్యాసంస్థల యాజమాన్యాల నుండి వేలు, లక్షలాది రూపాయలు దండుకొంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎన్ని పిర్యాదులు వచ్చినా కొందరు ఎంఈఓలు తనిఖీల వెళ్లకుండా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల నుండి నెల మామూళ్ళు తీసుకొంటుండటం నిత్యకృత్యమైంది. కొందరు ఎంఈఓలు క్యాంపుల పేరుతో విధులకు హాజరు కాకుండా తమ సొంత కార్యకలాపాలు, రియల్ ఎస్టేట్ దందాల్లో నిమగ్నమతున్నారని తెలుస్తోంది.

# క్రీడాకారుల ప్రాక్టీస్ షురూ

- సందడిగా ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్ - నేటి నుంచి ఆఖరి రౌండ్ దులీప్ క్రీకెట్ పోటీలు

**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త**

దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో ఇండియా ఏ,బీ,సీ,డీ టీమ్ క్రీడాకారులు బుధవారం ఆర్డీటీ స్పో ర్ట్స్ విలేజ్‌లో ప్రీక్టీస్ ముమ్మరంగా చేశారు.దీంతో స్పోర్ట్స్ విలేజ్‌లో ఆటగాళ్ళ సందడి నెలకోంది.ఆకరి రౌండ్ మ్యాచ్‌లు గురువారం నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు.ఇందులో భాగంగా సూర్యకుమార్ యాదవ్,మయాంక్ ఆగర్వాల్,అభిమన్యూ ఈశ్వర్,ముసిర్ ఖాన్,తనుష్ కోటియా,రింకూ సింగ్,కె.ఎస్.భరత్ తదితర క్రీడాకారులు నెట్స్‌లో బ్యాటింగ్,బౌలింగ్ ప్రాక్టీస్ చేశారు.దులీప్ ట్రోఫి విజేతగా నిలిచెందుకు జట్లు పోటా పోటిగా తలపడనున్నాయి.

## ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు మానుకోండి

సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా నాయకులు

**గుడిబండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

బుధవారం ప్రముఖ దినపత్రికలో వెలువడిన మడకశిర నియోజకవర్గంలో పడకేసిన పాలన అనే శీర్షికపై గుడిబండ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు, మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తమ శక్తికి మించి మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే అది చూసి జీర్ణించుకోలేని ఈరలక్కప్ప ప్రముఖ దినపత్రిక తప్పుడు రాతలు రాస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప , ప్రధాన కార్యదర్శి ప్రకాష్, లాయర్ శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్‌లు లక్ష్మినరసప్ప, బీమరాజు, మాజీ ఎంపిటిసి బోజరాజు, జనార్ధన్, సిటి స్వామి తదితర తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో పౌర్ణమి వేడుకలు పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిర్రాజు నగేష్ బృందం అన్నమాచార్య సేవ మండలి పోరాల్ల పుల్లయ్యవారి శిష్య బృందం పాల్గొని సామాజిక సేవలో భాగస్వామ్యంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమని హరీష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిర్రాజు నగేష్ బృందం అన్న మాచార్య సేవ మండలి పోరాల్లపుల్లయ్య వారి శిష్య బృందం పాల్గొని సామాజిక సేవలో భాగస్వామ్యంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు సహాయం చేయడమే కాక, దాతృత్వాన్ని, ప్రోత్సహించడం కూడా మన బాధ్యత అని పేర్కొన్నారు. దేవస్థానంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించడం సంతోషదాయకమని ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింతగా చేయాలని సంకల్పించాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, బిజెపి నాయకులు గిర్రరాజు, నగేష్, జింక రామాంజినేయులు, జింకా చంద్ర సాకే ఓబులేసు, దోలా రాజారెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడి విత్తనాలు పంపిణీ

సబ్సిడి విత్తనాలపు పంపిణీ చేస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని మేడాపురం సచివాలయం-1 పరిధిలోని రైతులకు బుధవారం సబ్సిడి విత్తనాలను వ్యవసాయ అధికారి రుక్సానా బేగం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు వెనుక్కోవడానికి వీలుగా ప్రభుత్వం 80 శాతం సబ్సిడిపై అందిస్తుంది. రైతులకు పెసలు, నాలుగు కేజీలు, ఉలవలు 10 కేజీలు కందులు 8 కేజీలు చొప్పున రైతులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వ్యవసాయ అధికారి రుక్సానా బేగంతోపాటు టిడిపి నాయకులు మాజీ సర్పంచు వెంకట్‌రాముడు సందులో వెంకటేష్, లడ్డు లక్ష్మయ్య, డైరీ బయన్న, పసల రాము తదితరులు పాల్గొన్నారు.

## బాలిక మిస్సింగ్‌పై కేసు నమోదు

**లేపాక్షి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని కంచిసముద్రం గ్రామానికి చెందిన రవి, గంగరత్నమ్మల కుమార్తె రేఖ (13) గత మూడు రోజులుగా కనిపించడంలేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులు మాట్లాడుతూ గత మూడు రోజులుగా తమ కుమార్తె ఆచూకిపై పోలీసుస్టేషన్ చుట్టూ తిరుగుతున్నా కుమార్తె కనిపించకపోవడానికి కారకులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తమ కుమార్తెను కంచిసముద్రం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కిడ్నాప్ చేసి వుంటారని అనుమానం కూడా వున్నట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. తమ కుమార్తె బ్రతికివుందో లేదో అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమార్తె కనిపించకపోవడానికి నలుగురు యువకులు కారణం కాగా అందులో ఒకరోజు తరువాత ముగ్గురు వ్యక్తులు గ్రామానికి తిరిగిరాగా మరో వ్యక్తి జాడ ఇంతవరకు తెలియలేదన్నారు. తమ కుమార్తెను ఆ నలుగురు వ్యక్తులు కిడ్నాప్ చేశారా లేక హత్య చేశారా అన్న అనుమానాలు వున్నట్లు వారు తెలిపారు. తమ కుమార్తె కనిపించకపోవడానికి కారకులైన వ్యక్తులను విచారిస్తే నిజానిజాలు బయటపడతాయని బాలిక తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు ఎంపికైన జీవన జ్యోతి పాఠశాల విద్యార్థులు

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

పట్టణంలోని జీవన జ్యోతి పాఠశాలలోని ఏడవ తరగతి చదువుతున్న ఎం రీతు పి.ప్రియదీప్తి అను విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్ మిస్టర్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేపాక్షిలోని నవోదయ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో మా విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగాఉందని వారు తెలిపారు. ఈ విద్యార్థులు ఈ నెల 20 నుంచి 21వ తేది వరకు కడప జిల్లాలోని వేంపల్లిలో జరిగే పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. తదుపరి హెడ్ మిస్టర్ సుజాతతోపాటు ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, అభినందన, శుభాకాంక్షలు తెలియజేశారు.

## అధికారం వచ్చి వంద రోజుల్లోనే విమర్శలా

- తేదేపా నాయకులు విమర్శ

విలేకర్లతో మాట్లాడుతున్న జడ్పిటిసి ఉమేష్ తదితరులు

**అగళి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ఇన్‌చార్జ్ పాలన వల్లే అభివృద్ధి శూన్యమని, అభివృద్ధి జరగడం లేదని, ప్రముఖ పత్రికలో వార్త ప్రచురితమైందని, కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజుల్లోనే అప్పుడే విమర్శలు మొదలు పెట్టారని తేదేపా నాయకులు జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు విమర్శించారు. తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారని, మడకశిర బస్టాండ్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను 24 గంటల్లో తొలగింప జేశారని, అధికారంలోకి వచ్చి రెండు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును గుండుమలకు పిలిపించి అభివృద్ధి పనులపై హామీలను తీసుకున్నారని, అవి మంజూరు అయ్యాయని తెలిపారు. రిజర్వాయర్లు, రోడ్లు తదితర హామీల పనులకు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నరసింహయ్య, రాజు, హనుమప్ప, రమేష్, మాజీ ఎంపిటిసి మల్లిక, మాజీ సర్పంచు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని నిమజ్జన వేడుకలు

స్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళి బసవన గుడిలో ఏర్పాటు చేసిన అగళి గ్రామానికి చెందిన బొజ్జగణపయ్యను, అంగరంగ వైభవంగా ఊరేగించి నిమజ్జనం చేశారు. ముందుగా గణనాథుని వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో ఊరేగింపు వాహనంలో ఎక్కించి ఊరేగించారు. భక్తులందరూ తిలకం దిద్ది, స్వామి ఊరేగింపులో పాల్గొనడంతోపాటు స్వామిపై పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. గ్రామంలో ప్రతి ఇంటి వారు ప్రత్యేకంగా స్వామికి కొబ్బరి కాయలు కొట్టించి హారతులు తీసుకున్నారు. ప్రత్యేకంగా శివమొగ్గ నుంచి రప్పించిన లింగద వీర స్వాముల బృంద నృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వారు స్వామిపై పాటలు పాడుతూ నృత్యం చేశారు. చెరువులో గణపయ్యను నిమజ్జనం చేశారు. నిమజ్జనం అనంతరం ఆలయ మండలి వారు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో కల్లుమర్రి గ్రామంలో

## త్రాగునీటి కోసం కాలువ పనులు

త్రాగునీటి కోసం కాలువ పనులు చేయిస్తున్న నాగరాజు

**మడకశిర సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామంలో సర్పంచ్ గంగమ్మ నాగరాజు ఆధ్వర్యంలో త్రాగునీటి కోసం బుధవారం కాలువ పనులను నిర్వహించారు. మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు మరియు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాలమేరకు కల్లుమర్రి గ్రామంలో త్రాగునీటి కోసం శివాలయం కాలనీలో పైప్‌లైన్ ఏర్పాటుకోసం జేసిబితో కాలువను త్రవ్వించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందప్ప, నరసేగౌడ్, నరసన్న, వీరక్యాతప్ప, పెద్దమూర్తి, కదిరి నరసింహమూర్తి, రంగనాథప్ప, రామలింగప్ప, మోహన్, మారుతిరెడ్డి, వెంకటేశప్ప తదితరులు పాల్గొన్నారు.

## నీటి కుంటలో పడి వ్యక్తి మృతి

**అగళి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మృతి చెందిన వ్యక్తి దృశ్యం

మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామానికి చెందిన రంగ (19) అనే యువకుడు నిప్పంటించుకుని అనంతరం ఇరిగేపల్లి నీటి కుంటలో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రంగ అమావాస్య, పౌర్ణమిరోజు విచిత్రంగా ప్రవర్తించేవాడని, నిన్నటి రాత్రి సైతం ఆ విధంగానే వ్యవహరించడంతోపాటు శరీరానికి నిప్పంటించుకున్నాడు. దాదాపు 70 శాతం శరీరం కాలిపోవడంతో ఆ మంటను తట్టుకోలేక చివరికి నీటి కుంటలో పడి మృతి చెందినట్లు సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. యువకుడు ఇలా ఉన్నఫలంగా ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నారు. ఎస్ఐ వీరేష్, సిబ్బంది శవాన్ని శవ పరీక్ష నిమిత్తం మడకశిరకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అసత్య రాతలు మానుకోకుంటే తగిన గుణపాఠం చెబుతాం..

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్

కౌన్సిలర్ నరసింహరాజు బుధవారం బాలాజీనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్ కౌన్సిలర్ నరసింహరాజులు మాట్లాడుతూ.. నిజంగా మీకు దమ్ముంటే వైకాపా ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే వసూల్ రాజా అవినీతిపై మీ సొంత పత్రికల్లో నిజాలు రాయండి అంటు వైసిపి సొంత దినపత్రికపై జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్ నరసింహరాజు పేర్కొన్నారను. వైసిపి అనుకూలమైన పత్రిక విష పత్రికలో రాసిన విషపు వార్తలపై వారు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో ఎన్నో మంచి పనులు చేస్తూ అభివృద్ధి బాట నడిపిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక వైకాపా నాయకులుఓ పత్రిక అనే విష పత్రిక ముసుగులో విష వార్తలు రాస్తున్నారన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా సరే అసాంఘీక కార్యకలాపాలకు మా నాయకులు ఎవరైనా ఎంతటి వారైనా ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. మంగళవారం ఎమ్మెల్యే రాజు కూడా సంబంధిత పోలీసు ధికారులకు మట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాపై ఏ పార్టీ వారైనా సరే వారిపై ఉక్కుపాదం మోపాలని తెలియజేశారు. అదే విధంగా నియోజకవర్గంలో ఎవరైనా ప్రభుత్వ బియ్యం కర్ణాటకకు తరలిస్తున్నట్లు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకువస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

## మాదాని అకాడమీ ఆధ్వర్యంలో స్వచ్ఛత 2కె రన్

- జిల్లా లీడ్ జిల్లా మేనేజర్ ఏవి రమణకుమార్

స్వచ్ఛత హీ సేవా 2కె రన్‌లో నిర్వాహకులు

**గోరంట్ల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం జీవవాండ్లపల్లి నుండి తిప్పరాజుపల్లి వరకు స్వచ్ఛత హీ 2కె రన్ కార్యక్రమం మాదాని డిఫెన్స్ అకాడమీ సహకారంతో బుధవారం సత్య సాయి జిల్లా లీడ్ జిల్లా మేనేజర్ ఏవి రమణకుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను అక్టోబర్ 1వతేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో నిర్వహించాలని అధికారులు సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. ప్రధానంగా ప్రజాప్రతినిధులు, ప్రముఖులను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛత హీ సేవాపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మన చుట్టూ వుండే పరిసరాలను పరిశుభ్రంగా వుండేలా చూడాలన్నారు. 2కె రన్‌లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన సాయిసాగర్, ఉదయ్, సుబహాన్‌లకు ఎల్‌డిఎం రమణకుమార్, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ వివేక్, ఆర్థిక అక్షరాస్యత జిల్లా కో ఆర్డినేటర్ వీరమారుతి, గోరంట్ల కౌన్సిలర్ శివశంకర్, మాదాని డిఫెన్స్ అకాడమీ పిఐటి బాబాఫకృద్దీన్, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో పరుగు పందేలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**గోరంట్ల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్‌జిఎఫ్ మండల స్థాయి బాలికల పోటీల్లో భాగంగా అండర్-17 విభాగంలో వంద మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. ఇందులో కీర్తన మొదటి స్థానం, వైష్ణవి రెండవ స్థానం, దివ్య మూడవ స్థానం సాధించారు. 100 మీటర్ల అండర్-14 విభాగంలో దీపిక మొదటి స్థానం, కళ్యాణి రెండవ స్థానం, హేమ మూడవ స్థానం సాధించారు. అండర్-17 విభాగం 200 మీటర్ల పరుగుపందెంలో బృంద మొదటి స్థానం, వెన్నెల రెండవ స్థానం, నవ్య మూడవ స్థానం సాధించారు. అండర్-14 విభాగం 200 మీటర్ల పరుగు పందెంలో శశిరేఖ మొదటి స్థానం, దీపిక రెండవ స్థానం, కళ్యాణి మూడవ స్థానం సాధించారు. వాలీబాల్ పోటీల్లో అండర్-17 విభాగంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ విన్నర్ కాగా జెడ్‌పిహెచ్‌ఎస్ పులేరు రన్నర్స్‌గా నిలిచారు. అండర్-14 విబాగంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ విన్నర్ కాగా జెడ్‌పిహెచ్‌ఎస్ ఉర్దూ గోరంట్ల రన్నర్స్‌గా నిలిచారు. చెస్ అండర్-17 విభాగంలో కెజిబివి విన్నర్స్ కాగా ట్రైబర్ వెల్ఫేర్ రన్నర్స్‌గా నిలిచారు. అండర్-14 విభాగంలో జెడ్‌పిహెచ్‌ఎస్ బాలికలు విన్నర్స్‌గా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, పిడి రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిలు వెంకటరమణనాయక్, రవీందర్‌నాయక్, రామచంద్రనాయక్, కృష్ణారెడ్డి, మనోహర్, బాష, సూర్యనారాయణమ్మ, ప్రమద, యమునా, అంబిక, వసంత, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్లలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు

**గోరంట్ల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలో బుధవారం మండల ఎంపిడిఒ రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో బ్లీచింగ్, లిక్విడ్ స్ప్రే ద్వారా దోమల నివారణ, అలాగే నీటి నిలువలను శుభ్రపర్చడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది. పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు

కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ అండ్ పిజి కళాశాలలో బాలాజీ విద్యా సంస్థల అధినేత పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు విద్యార్థులు, అధ్యాపకులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగాకేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి మాట్లాడుతూ.. పల్లె రఘునాథరెడ్డి విద్యా విషయంలో సాధించిన విజయాలను గుర్చి తెలియజేశారు. అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, అందరి మన్ననలు పొందడం జరిగిందన్నారు. మున్ముందు మరింత అభివృద్ధి బాటలో పల్లె రఘునాథ్‌రెడ్డి వెళతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## భూ బాధిత రైతులకు న్యాయం చేయండి

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

దర్మవరం మండలం, తుంపర్తి గ్రామ రైతుల నుంచి గృహ నిర్మాణాల కోసం సేకరించిన భూములకు ఇవ్వాల్సిన పరిహారం గురించి పరిటాల శ్రీరామ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. తుంపర్తి గ్రామానికి చెందిన 90 మంది నిరుపేద రైతు కుటుంబాల నుంచి 210 ఎకరాల భూమిని గతంలో గృహ నిర్మాణాల కోసం సేకరించారన్నారు. ఒక ఎకరాకు 5 లక్షల పరిహారం చెల్లిస్తామని చెప్పగా కొంత మంది పరిహారం తీసుకోగా మెజార్టీ రైతులు ఒప్పుకోకపోవడంతో వారికి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వకుండా గృహాలను నిర్మించారన్నారు. ఈ అన్యాయంపై సంబంధిత రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా రైతులకు న్యాయం చేయమని న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చినా అధికారుల చుట్టూ తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దీనిపై స్పందించిన మంత్రి పరిశీలించి అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మంత్రి నారాలోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు అంశాల గురించి శ్రీరామ్ లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

## వరదబాధితులకు రూ లక్ష విరాళం

**పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

నారా లోకేష్‌కు చెక్కును అందచేస్తున్న సురేష్

వరదబాధితుల సహాయార్థం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు పుట్టపర్తి టిడిపి యువనాయకులు ఊరువాకిలి సురేష్ నాయుడు బుధవారం విజయవాడలో లక్ష రూపాయల విరాళం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ సురేష్ నాయుడు చేస్తున్న పలు సేవాకార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ లోకేష్ దృష్టికి పుట్టపర్తి పుడా చైర్మెన్ పదవి తనకు కేటాయించాలని అభ్యర్థించారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి త్వరలో అందరికి న్యాయం చేస్తామన్నారు.

## రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్‌లు పంపిణీ

**రామగిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం ద్వారా ఎపిఎంఐపి సేవా ద్వారా సిగ్నెట్ డ్రిప్ కంపెని వారు రైతుకలు 90, 70 శాతం సబ్సిడితో మంజూరు చేశారు. 10 మంది రైతులకు మంజూరు చేశారు. లింగమయ్య, ఆదెప్ప (గుడుశాల), గోపాల 10 మంది రైతులకు మంజూరు అయినాయి. ఇలాంటి అవకాశం గత ప్రభుత్వంలో లేదు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసింది. రైతు బాల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పేరూరు రైతులు ఎస్.ఇనాయతుల్లా గుడుశాల ఆదెప్ప, బెస్త ఆదినారాయణ, శీనా, లింగమయ్య, వడ్డి తిప్పన్న, గుడుశాలసిద్దయ్య,నాగరాజు, బెస్త మల్లికార్జున, జొన్నవులు శీనా పాల్గొన్నారు.

## ప్రజా డాక్టర్ మృతి

**రామగిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర చౌదరి (ఫైల్‌ఫోటో)

మండల కేంద్రమైన రామగిరిలో ప్రజా డాక్టర్‌గా పేరొందిన డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర చౌదరి(56) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతి పట్ల రామగిరితోపాటు సమీప గ్రామాలైన కానుగుల కుంట, ఆర్ కొత్తపల్లి గ్రామాలలోని ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు. ఏ జబ్బు వచ్చినా డబ్బు ఉన్నా లేకున్నా వైద్యం చేసేవాడని రూ.10 ఇచ్చిన తీసుకునే వాడని, రూ.10డాక్టర అని కూడా పిలిచేవారని గ్రామస్తులు తెలిపారు. డాక్టర్ మృతి చెందారన్న వార్త తెలియగానే పలు గ్రామాలనుంచి ప్రజల తండోపతండాలుగా వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈయన బిజెపి మండల కన్వీనర్‌గా పని చేశారు. బిజెపి నాయకులు కూడా డాక్టర్‌కు నివాళులు అర్పించారు.

## మేడాపురంలో గంగమ్మ దేవతకి బోనాలు

గంగమ్మకు దేవతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యాలు

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని మేడాపురం గ్రామంలో మాలల ఆరాధ్య దైవమైన గంగమ్మ దేవతకు ఘనంగా బోనాలు సమర్పించారు. బుధవారం పౌర్ణమి సందర్భంగా మాల కులస్తులు ఆరాధ్య దైవమైన మాల గంగమ్మ దేవతకి బోనాలు పట్టారు. ఉదయాన్నే మాల మహిళలు భక్తి శ్రద్ధలతో బోనము వండిన బోనం దుత్తలు తలపైన ఎత్తుకొని ఉరుములు, డప్పుల వాయిద్యాలతో, ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. మహిళలు ఆలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అనంతరం అమ్మవారికి బోనం నైవేద్యంగా పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లి జాతరను ఘనంగా జరుపుకున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం బాగుంటుంది

గ్రామసభను నిర్వహిస్తోన్న అధికారులు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ పరిశరాలను పరిశుభ్రంగా వుంచుకున్నప్పుడే ఆరోగనయంగా వుండగలుగుతారని ఎంపిడిఓ సాయిమనోహర్ అన్నారు. బుధవారం మండలంలోని అన్ని పంచాయితీలలో స్వచ్ఛతా హీ సేవ 2024లో భాగంగా స్వచ్ఛతా రన్, సైక్లోథాన్, మారథాన్‌లను నిర్వహించారు. నీరు నిల్వ వున్న చోట్ల దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్, లిక్విడ్ స్ప్రేలను చల్లించారు. ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం శానిటేషన్ వర్కర్లకు పస్ట్‌ఎయిడ్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజా ప్రతినిదులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వలస వార్డు మెంబర్ మృతి

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అమర

## మున్సిపల్ స్కూల్ స్వీపర్స్ అండ్ వాచ్‌మెన్లకు బకాయి ఉన్న 5 నెలల వేతనం వెంటనే ఇవ్వాలి

### - ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్

నిరసన వ్యక్తం చేస్తున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన

మాట్లాడుతున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాజేష్ గౌడ్

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

మున్సిపల్ స్కూల్స్‌లో పార్ట్ టైమ్ కంటెంజెంట్ వర్కర్లుగా పని చేస్తున్న స్వీపర్లు, వాచ్‌మెన్‌లకు 8వేల రూపాయలు వేతనం ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మున్సిపల్ స్కూల్ స్వీపర్స్ అండ్ వాచ్‌మెన్ సమస్యలు పరిష్క రించాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ.. అనం తపురం నగర పాలక సంస్థ పరిధిలోఓని మున్సిపల్ స్కూల్స్‌లో 20, 30 సంవత్సరాలుగా పని చేస్తున్న స్వీపర్లు, వాచ్‌మెన్లకు 4వేల రూపాయలు మా త్రమే వేతనం ఇవ్వడం సరైందికాదన్నారు. ఇదేపని చేస్తున్నప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు మాత్రం 8వేలు రూపాయలు వేతనం ఇస్తూ మున్సిపల్ స్కూల్స్ లో మాత్రం 4వేలు ఇస్తే వారి కుటుంబ పోషణ ఏ విధంగా జరుగు తుందన్నారు.

దేశంలో ఒక కుటుంబ పోషణకు 26వేలు అవసరమని కేంద్రం చెబుతుంటే 4వేలు వేతనం ఇవ్వడం దుర్మా ర్గమన్నారు. కార్మికుల వేతనాలు, 3, 4 నెలలకు ఒక సారి బిల్లులు పెడుతూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారన్నారు. 1994 సంవత్సరం ముందు విధుల్లో చేరిన వారిని పర్మినెంట్ చేయమని హైకోర్టు తీర్పు ఇచ్చినా మున్సిపల్ అధికారులు పోస్టులు కాలీలు లేవని కుంటి సాకులు చెప్పడం సరైం దికాద న్నారు. కార్మికులకు 4 వేల నుంచి 8 వేలు పెంచాలన్నారు. బకాయి ఉన్న 5 నెలల వేతనాలను వెంటనే విడుదల చేసి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు, సమితి సభ్యులు ప్రసాద్, స్కూల్ స్వీపర్స్ అండ్ వాచ్‌మెన్ నాయకులు రఫి, అసేన్, నాగభూషణ, కుళ్లాయప్ప, లక్ష్మి దేవి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగుకు హెచ్‌ఎల్‌సి కెనాల్ ద్వారా నీటిని అందించాలి

### - పండ్ల తోటల సాగు చేసిన రైతులను ఆదుకోవాలి - మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్

సాకే శైలజానాథ్

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి

పంట సాగుకు హెచ్‌ఎల్‌సి క ఎనాల్ ద్వారా నీటిని అందించాలని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యం కరువు పీడిత ప్రాంతంగా ఉన్న రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా అనం తపురం జిల్లా తీవ్రంగా నష్టపోతోందని, ఈ జిల్లాకు ఉండే ఒకే ఒక నికర సాగునీటి వనరు హెచ్‌ఎల్‌సి మాత్రమే అన్నారు. దీనికింద 1,45, 236 ఎకరాల ఆయకట్టు ఉందని డ్యాం చరిత్రలో ఏనాడు పూర్తి ఆయకట్టు సాగు కాలేదన్నారు. హెచ్‌ఎల్‌సి కెనాల్ ద్వారా వచ్చే సాగు, తాగు నీటి హెచ్ ఎల్‌సి కాలువను రాష్ట్ర సరిహద్దుల్లో ఆధునికరించేఉదకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. హెచ్‌ఎల్‌సి కెనాల్ పిచ్చి మొక్కలతో చాలా బాగం పూడిపోయిందని, దీంతో నీటి ప్రవాహం సామర్థ్యం పూర్తిగా తగ్గిపోయి ంద న్నారు. దీనితో రాష్ట్ర రైతాంగానికి వచ్చే సాగు నీరు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. అం దుకు ప్రభుత్వం నిధులు కేటాయించి హెచ్‌ఎల్‌సి కెనా ల్ పూడికతీతలు చేపట్టి కనీసం కెనాల్ 4వేల క్యూసెక్కులు ప్రవహించే విధంగా పనులు చేప ట్టాలని ఆయన ప్రభుత్వానికి శైలజానాథ్ సూచించారు.

## స్థానిక డిగ్రీ కళాశాలలో అత్యాధునిక రసాయన శాస్త్ర పరిశోధన ప్రయోగ శాల ప్రారంభం

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత

కదిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌టి ఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యాధునిక రసాయన శాస్త్ర ప్రయోగ శాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత బుధవారం ప్రారంభించారు. ప్రయోగ శాల స్థాపనకు కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ అయిన డిఎస్‌సి-ఎస్‌ఈ ఆర్‌బి నుంచి సుమారు రూ.25 లక్షలతో ప్రాజెక్టును నిర్మించామన్నారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు డా.యువి సుబ్బారెడ్డిని సిబ్బంది, ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సాధారణంగా ఇటువంటి ప్రాజెక్టులు కేంద్ర విశ్వ విద్యా లయాల్లో ఐఐటిల్లో మాత్రమే ఉంటాయని అలాంటిది డిగ్రీ కళాశాలలో అధ్యా పకులు పని చేస్తూ ఇంతటి బృహత్తర ప్రాజెక్టును ఇక్కడకు తీసుకురావడం ప్రధాన పరిశోధకుడు డాక్టర్ యువి సుబ్బారెడ్డి కృషి ఎనలేనిదన్నారు. డాక్టర్ యువి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ప్రాజెక్టు మంజూరు చేసిన డిఎస్‌సి ఎస్‌ఇఆర్‌బి ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు. గోల్డ్ కాంప్లెక్స్‌ను వినియోగించి, యాంటి ఫంగస్, యాంటీ బ్యాక్టీరియా, యాంటీ క్యాన్సర్ గుణాలు కలిగిన ఔష ధాలను తయారు చేయడానికి ఉపయోగపడే ప్రక్రియలను అభివృద్ధి చేస్తు న్నట్లు తెలిపారు. ఈప్రయోగం విజయవంతం అయితే బయాలజికల్ యాక్టి విటీస్ కలిగిన అనేక సహజ ఉత్పత్తులు తయారు చేయడంలో చాలా ముందడుగు వేసినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఖర్చులుకు డబ్బులు ఇవ్వాల్సిందే - ఇది ఒక వీఆర్వో వాదన - అవినీతి విఆర్‌ఓపై చర్యలు తీసుకోండి

.ఆత్మకూరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అవినీతికి పాల్పడుతున్న వీఆర్వో మల్లిఖార్జునపై చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని మండల సిపిఐ పార్టీ నాయకుడు రామకృష్ణ అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు విఆర్‌ఓ గా విధులు నిర్వహిస్తూన్న మల్లిఖార్జున రైతుల పట్ల కఠినంగా ప్రవర్తిస్తున్నాడని, ఆత్మకూరుకు చెందిన రైతు అవలిగొండ సిద్దప్ప కుమారులు ఈశ్వరయ్య, నారాయణస్వామి తమ వంశవృక్షం కావాలని విఆర్‌ఓను సంప్రంది ంచగా డబ్బులు డిమాండ్ చేస్తున్నాడన్నారు.బాధితులు వంశవృక్షంనకు డబ్బులు ఎందుకు ఇవ్వాలని విఆర్‌ఓను అడుగగా మాకు ఖర్చులు ఉంటాయి డబ్బులు ఇవ్వాల్సిందే,ఇదంతా సర్వసాధారణమే అని డబ్బులు డిమాండ్ చేస్తూన్నారని రామకృష్ణ ఆరోపిస్తున్నారు.మండలంలో విఆర్వోపై పలు ఆరోపణలు ఉన్నాయని ప్రతి పనికి పది వేలు నుండి యాభైవేలు రూపాయల వరకు రైతులను డిమాండ్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడన్నారు.ఎరైనా ప్రశ్నిస్తే మీరు ఎమైనా చేసుకొండి అని బెదరిస్తాడని రైతులు అవేదన వ్యక్తంచేస్తూరని పేర్కొన్నారు.అవినీతి విఆర్వోపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తహశీల్దార్ కార్యలయం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహి స్తామన్నారు.సిపిఐ పార్టీ నిర్వహిస్తున్న ధర్నాకు రైతులు పాల్గోనాలని పిలుపునిచ్చారు.

## అంగన్‌వాడి కేంద్రంలో గర్భవతులకు సీమంతాలు

### పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీ బిడ్డ ఆరోగ్యం మేరుగు - ఐసిడిఎస్ పిడి శ్రీదేవి,సిడిపిఓ ధనలక్ష్మి,సూపర్‌వైజర్ భారతి

గర్భవతులకు సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, సెప్టెంబర్18ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అక్కంపల్లి గ్రామపంచాయితీలోని అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ వారు పౌష్టికాహార మహోత్సవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలో గల గర్భవతులకు సీమంతాలు చేపట్టి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీ, బిడ్డ ఇద్దరు ఆరోగ్యం జీవించడం జరుగుతుందని పిడిశ్రీదేవి, ఐసిడిఎస్ సిడిపిఓ ధనలక్ష్మి,సూపర్ వైజర్ భారతి గర్భవతులకు తెలియజే శారు. రూరల్ మండల పరిధీలోని అక్కంపల్లిలో బుధవారం ఐసిడి ఎస్, వైద్య ఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో పౌష్టికాహార మాహోత్సవాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి పిడి శ్రీదేవి,సిడిపిఓ ధనలక్ష్మి, సూపర్ వైజర్ భారతి హాజరెయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికా హారం తీసుకోవడం ద్వారా తల్లీ బిడ్డ ఆరోగ్యంగా జీవించడం జరుగుతుందని అదే విధంగా మహిళ గర్భం దాల్సినప్పటి నుంచి రెండు సంవత్సరాల వరకు పోషకాహారమైన ఆహారపదార్థలు తీసుకోవడం వలన మహిళలో రక్తహీనతను అరి కటావచాన్నారు. అదే విధంగా డయేరియా నివారణ కోసం ప్రతి ఒక్క రూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుకున్ని ఆహారంను తీసుకోవాలన్నారు. మార్కెట్‌లో చౌకగా దొరికే పోకవిలువన్న ఆహారపదార్థ లను తీసుకోవాలని వారు గర్భవతులకు తెలియజేశారు. అదే విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను అధికంగా వాడడం వలన ఎక్కువ మంది ఆనారోగ్య పాలవడడం జరుగుతుందని కావున ప్లాస్టిక్ వాడకంను తగ్గించి ఆరోగ్యంను కాపాడుకోవాలన్నారు. అనంతరం వారు గ్రామంలో విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి టిచర్లు శశికళ,బీబి,లతమ్మ, హుస్సేన్‌బీ, ఏఎన్ ఎమ్, ఆశావర్కర్లు,వీరితో పాటుగర్భవతులు,బాలింతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అధినేతను కలిసిన ఎల్.ఎం.మోహన్‌రెడ్డి

వైఎస్.జగన్‌తో ఎల్ఎం.మోహన్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లిలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎల్ఎం.మోహన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించడం జరిగింది.

## బుక్కరాయసముద్రం మండలంలో స్వచ్ఛతహీసేవా

స్వచ్ఛతహీసేవా కార్యక్రమాలు

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల యందు స్వచ్ఛత హీసేవా కార్యక్రమం నిర్దేశించబడిన షెడ్యూల్ మేరకు నిర్వహించినట్లు సంబందిత అదికారులు తెలియజేశారు.స్వచ్ఛతహీసేవా 2024 కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయ డమైనది, స్వచ్ఛత,పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్య పరిరక్షణ గురించి గ్రామ ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించవలసి ందిగా స్వయం సహాయక సంఘాలను కోరడమైనది,గ్రామాల యందు నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తి నివారణ కొరకు బ్లీచింగ్ లిక్విడ్ స్ప్రేచేయిం చడమైనది.పారిశుద్ధ్య కార్మికు లతో సానిటేషన్ పనులను చేయించడమైనది. పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రథమ చికిత్సా విధానం గురించి అవగాహన కల్పించడమైనది.

## సమర్ధవంతంగా విధులు నిర్వహించిన డిఎస్పీకు ఘన సన్మానం

డిఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన నగర డిఎస్పీ పివివి ప్రతాప్‌ను ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్య ంలో ఘనంగా సన్మానిం చడం జరిగి ంది. బుధవారం నగరంలోని డిఎస్పీ కార్యాలయంలో కుల సంఘాల ఆధ్వ ర్యంలో డిఎస్పీ పివివి ప్రతాప్‌కి దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అంద జేసి ఘనంగా సన్మానించారు. విధుల నిర్వహణలో అన్ని వర్గాల ప్రజలకు చట్ట పరంగా న్యాయం జరిగేలా కృషి చేయడం సంతోషించదగ్గ విషయం అన్నా రు. ముఖ్యంగా పోలీసు శాఖ పట్ల ప్రజలకు అత్యంత నమ్మకం ప్రేమా నురాగాలు పొందేలా కలిసిపోతూ ఎప్పటికప్పుడు సమస్యలకు తావు లేకుండా కృషి చేశారన్నారు. ఉద్యోగ విధుల నిర్వహణలో బదిలీలు సహజమేనని ఎక్కడ పని చేసినా అంకిత భావంతో పని చేస్తారని నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు సాకే హరి, కావేటి ఉమామహేశ్వరి, సాకే చిరం జీవి, జిమ్ము నాగేంద్ర, దేవరకొండ ఉమాశంకర్, సాకే గాయత్రి, డాబా రమేష్, మాధవయ్య, గుజ్జల చంద్ర, రమణ, మణి పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ నిరసనకు పిలుపు

వైఎస్ షర్మిలా రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బిజెపి మిత్రపక్షమైన శివసేన పార్టీ (చిందేవర్గం) శాసనసభ్యులు సంజయ్ గైక్వాడ్, ఇతర బిజెపి నేతలు చేసిన దిగజారుడు వ్యాఖ్యలు ఖండిస్తూ ఈ నెల 19వ తేదిన అంటే గురువారం ఉదయం 11 గంటలకు అన్ని జిల్లాల్లోని జిల్లా కమిటీలు/ నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమాల్లో ఆయా జిల్లాలోఓ్లని కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, స్థానికులను కూడా సమన్వయం చేసుకొని నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఆదేశించినట్లు అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వై.మధుసూధన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర ఇశ ఎస్ఎస్.రాజా వేరువేరు ప్రకటనలలో తెలియజేశారు.

## బస్సుల పనితీరుపై డిపో మేనేజర్లతో సమీక్ష సమావేశం

### - ఆదోని రీజినల్ మేనేజర్ సుమంత్

సమావేశంలో పాల్గొన్న ఆదోని రీజినల్ మేనేజర్ సుమంత్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని డిపో మేనేజర్లు, డిపో ట్రాఫిక్ ఇన్‌చార్జ్‌ల సమీక్షా సమావేశాన్ని అనంతపురం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం ఆదోని రీజినల్ సుమంత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి బస్సు సర్వీసు యొక్క పనితీరు, బస్ షెడ్యూల్ టైమింగ్స్‌ను పరిశీలించారు. బస్సులు ఎల్లప్పుడూ ప్రయాణీకులకు సౌకర్యవంతంగా సమయానుగుణంగా వుండేలా చూడాలన్నారు. ఆర్టీసి కార్గో గురించి విస్తృతంగా ప్రచారం చేసి అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్గోలో స్వీకరించిన వస్తువులను వెంటనే డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని డిపోల్లో ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు అవగాహన కల్పించాలని, ప్రమాదాలు జరుగు ప్రదేశాలను గుర్తించి అక్కడ జాగ్రత్తగా అప్రమత్తంగా బస్సు నడిపి సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే ధ్యేయంగా డ్రైవర్లు, కండక్టర్లు పనిచేయాలన్నారు. అలాగే కెఎంపిఎల్ పెంచాలని, బ్రేక్ డౌన్ తగ్గించి ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచే యాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటి సిటిఎం రమేష్ బాబు, అనంతపురం జిల్లాలోని డిపో మేనేజర్లు పి.నాగ భూపాల్, జిఎల్ శంకర్, కె.రాఘవేంద్ర, కె.సురేష్ కుమార్, సి.బాలాజీ దయాళ్, పిఒ చంద్రా యుడు, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ ఆర్‌విపి బాబు, ఎస్‌కె నాయక్, ఆర్‌ఎం ఆఫీసర్ ఎస్‌టిఐఎం నాగార్జున, ఏఎంఎఫ్ సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నగరపాలక సంస్థ కమీషనర్ జి.నాగరాజు

బాధ్యతలు చేపడుతున్న నగరపాలక సంస్థ కమీషనర్ నాగరాజు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం నగరపాలకసంస్థ మున్సిపల్ కమీషనర్‌గా జి.నాగరాజు బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు విభాగాల ఉన్నతాధికారులు. ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలకు, వ్యాపారులకు ఉపయోగపరంగా అధికారులందరూ ప్రజాప్రతినిధులను కలుపుకుని విధులు నిర్వహించాలని అధికారులకు తెలియచేశారు. ఎక్కడా నీటి కొరత, అక్రమ కట్టడాలు, ఇతర కార్యక్రమాలు ప్రజలకు ఇబ్బంది పెట్టే విధంగా వుండకూడదని ఆయన తెలిపారు.

## గాయపడిన జింకను స్వాధీనం చేసుకున్న పోలీసులు

అమడగూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని అమడగూరు - బిళ్లూరు రోడ్డు మార్గంలో బిళ్లూరు క్రాస్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొన్న సంఘటనలో ఒక జింక గాయపడింది. ఈ ప్రమాదంలో జింక ముందు కాళ్లకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న అటవీఅధికారులు హరీష్‌రావు, ఎస్ఐ వెంకటనారాయణ పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన జింకను స్వాధీనం చేసుకున్నారు. జింకకు మెరుగైన వైద్యం అందించేందుకు పశువైద్యాధికారి వద్దకు తీసుకెళ్లారు.

## టపాసుల దుకాణాలపై పోలీసుల దాడులు

అక్రమంగా నిల్వ వుంచిన టపాసులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

యాడికి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు తాడిపత్రి డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు ఉత్తర్వుల మేరకు యాడికి సిఐ ఈరన్న సిబ్బందితో కలిసి పట్టణంలో అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా టపాసులు విక్రయిస్తున్న దుకాణాలపై బుధవారం దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ వుంచిన టపాసులను స్వాధీనం చేసుకుని సంబంధిత దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. మండల వ్యాప్తంగా అక్రమంగా టపాసులు నిల్వ వుంచినా, అమ్మినా చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ శివ, కానిస్టేబుళ్లు హరి, శివ, తదితరులు పాల్గొన్నారు. కాగా మండల వ్యాప్తంగా పేకాట, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంలో భాగంగా సిఐ ఈరన్న చేపడుతున్న చర్యలను మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## వరదబాధితులకు టి కుంట్లపల్లి గ్రామస్తులు రూ 45 వేలు విరాళం

### - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి నగదు అందచేత

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త : బుడమేరు వరద ప్రవాహంలో నిరాశ్రయులయిన విజయవాడ ప్రజలను అదుకునేందుకు మానవతావాదులు ఉదారంగా విరాళాలు అందచేస్తున్నారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని తుమ్మలకుంట్లపల్లికి చెందిన గ్రామస్తులు జిన్నే వెంకటేష్ నాయుడు, ముసలిరెడ్డి, ఎస్ సాంబమూర్తి, పి రవి, లక్ష్మినరసు, జనార్ధన్‌రెడ్డి, శ్రీరామ్‌నాయుడు, హరుణ్, గౌస్‌పీర్, పి నరేష్, వేణు, నరసింహులుతో పాటు మరికొంతమంది మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డికి బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ 45 వేలు నగదును అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విజయవాడ ప్రజలు పడుతున్న కష్టాలు చూసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిషలు వారికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు అప్రమత్తం చేస్తూ వరదభాదితుల మధ్య గడిపిన చంద్రబాబును సోషల్ మీడియా, టివీల్లో చూసి చలించిపోయామన్నారు. తమ వంతు సాయంగా వారిని ఆదుకునేందుకు గ్రామంలో విరాళాలు సేకరించి సిఎం సహాయనిధికి అందచేస్తున్నామన్నారు. దీంతో మాజీ మంత్రి పల్లె గ్రామస్తులను అభినందించారు. టి కుంట్లపల్లి గ్రామస్తులను ఆదర్శంగా తీసుకుని వరబాధితులను ఆదుకునేందుకు అందరూ ముందుకు రావాలన్నారు.

## మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో పల్లెకు ఘన సన్మానం

పల్లెను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్న అభిమానులు

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి 71వ పుట్టినరోజును పురస్కరించుకుని ఓడిసి మండలానికి చెందిన మైనార్టీ టిడిపి నాయకులు తుమ్మల మహబూబ్‌బాష, పక్ప్ బోర్డు మాజీ డైరక్టర్ జౌళి బాబా, సీనియర్ పాత్రికేయులు సాదిక్‌వలి, అబ్లూహుసేన్‌ల ఆధ్వర్యంలో పల్లెను ఘనంగా సన్మానించారు. భారీ పూలమాలవేసి, మల్లెపూల కిరీటం అలంకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. మండల కనీ వ్నర్ జయచంద్ర, బిసిసెల్ నాయకులు బొడ్డు జయన్న, లక్ష్మినారాయణరెడ్డి, నరసింహారెడ్డి, ఎస్సీ ఎస్టీ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసనాయక్ తదితరులు మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలియచేశారు.

## గర్భవతులకు సీమంతం నిర్వహించిన కౌన్సిలర్ రేష్మపర్వీన్

సీమంతంలో పాల్గొన్న కౌన్సిలర్ రేష్మపర్వీన్

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని 27వవార్డులోని అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం కౌన్సిలర్ రేష్మపర్వీన్ ఆధ్వర్యంలో గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు. ముం దుగా కౌన్సిలర్ రేష్మపర్వీన్ వార్డులో పర్యటించారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లను కౌన్సిలర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

అన్నదానం నిర్వహిస్తున్న బాలిరెడ్డి కుటుంబసభ్యులు

యాడికి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డు రాఘవేంద్ర కాలనీలో వున్న అగాపే ఆశ్రమంలో బుధవారం వైసిపి కార్యకర్త చిట్టెం బాలిరెడ్డి ఆయన కుటుంబసభ్యులు అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. బాలిరెడ్డి కుటుంబసభ్యులు ప్రతి సంవత్సరం తమ ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలిరెడ్డి కుటుంబసభ్యులకు వృద్ధులు, ఆశ్రమ సంరక్షకుడు ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రెండవ రోజు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు

పుట్లూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని అన్ని పంచాయతీల్లో బుధవారం రెండవ రోజు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛత రన్, మారథాన్, సైక్లో తాన్స్, గ్రామ సమైక్య సంఘాలతో సమావేశం, దోమల వృద్ధి నివారణ చర్యలు, డ్రైనేజీల్లో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయడం, క్లాప్ మిత్రలకు ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కార్యక్ర మం నిర్వహించారు. అదేవిధంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంకు సంబ ంధించిన వీడియోలను ప్రదర్శించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం

పుట్లూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లతో ఎంపిడిఒ యోగానందరెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కూలీల సంఖ్యను పెంచడం, హార్టికల్చర్, బండ్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లా

04ATP18_04ATP18.qxd 18-09-2024 PM 11:23 Page 1



# విజయవాడ వరద బాధితులకు పరిటాల ట్రస్ట్ సాయం

**- సీఎం చంద్రబాబుకు రూ.5లక్షల చెక్ అందజేసిన పరిటాల శ్రీరామ్**

**- ప్రజలు ఎక్కడ కష్టాల్లో ఉన్నా.. పరిటాల ట్రస్ట్ సాయం అందిస్తుందన్న శ్రీరామ్**

**- ఇప్పటికే ప్రత్యక్షంగా బాధితులకు బాసటగా నిలిచిన పరిటాల సునీత**

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

విజయవాడలో వరద బాధితులకు పరిటాల రవీంద్ర ట్రస్ట్ మెమోరియల్ సాయం ప్రకటించింది. ఇటీవల విజయవాడ ప్రాంతంలో కనీ విని ఎరుగని రీతిలో వరదలు వచ్చి.. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. చాలాకుటుంబాలు సర్వం కోల్పోయాయి. ఈ నేపథ్యంలో బాధితులకు తమ వంతు సాయం అందించాలన్న ఉద్దేశ్యంతో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత ముందుకొచ్చారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు, ఇప్పుడు విజయవాడ వరద బాధితుల కోసం 5 లక్షల రూపాయలు ప్రకటించింది. పరిటాల శ్రీరామ్ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి చెక్ అందజేశ్శారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. విజయవాడ వరద బాధితుల ఆవేదన అంతా ఇంతా కాదని, వారు నష్టపోయింది. చూస్తే మనం ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందన్నారు. అందుకే మా వంతు ఈ సాయం చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ యవాడ వరద బాధిత ప్రాంతాల్లో మూడు రోజుల పాటు పర్యటించి, బాధితులకు బాసటగా నిలిచారు. నిత్యవసరాల పంపిణీ చేయడమే కాకుండా కాలనీలు శుభ్రం చేసే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. బాధ తుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి కష్ట, నష్టాలు తెలుసుకుటూ వారిలో ధైర్యం నింపారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారాలోకేష్‌బాబుని గౌరవపూ ర్వకంగా కలవడం జరిగింది.

ముఖ్యమంత్రికి సహాయాన్ని అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

# వంద రోజుల్లో వంద అభివృద్ధి సంక్షేమాలు - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదికి వంద రోజులు పూర్తి అవుతోందని ఈ వంద రోజుల ఎన్‌డిఏ పాలనలో వంద అభివృద్ధి సంక్షేమాలు అమలు చేసినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించినా నేడు వంద రోజుల్లోనే వందకుపైగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తమనాయుడు నారా చంద్రబాబునాయుడు అమలు చేశారని, గత ప్రభుత్వంలో మొదటి వంద రోజుల్లో జగన్ ప్రభుత్వం 250 పెన్షన్ పెంచడం తప్పా మరే ఇతర హామీలను అమలు చేయలేదని ఆమె విమర్శించారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చి ఉంటే విద్యుత్ చార్జీల బాధుడు, విద్యుత్ కోతలు పెరిగి ఉండేవని, పింఛన్ 3వేలకే పరిమితమై ఉండేదన్నారు.

నేడు చంద్రన్నపాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వంద రోజుల్లో సాధించిన ప్రముఖ విజయాలు ఇచ్చిన హామీల మేరకు పెన్షన్లను ఒకేసారి 1000 పెంచి ఒకటో తేదీనే ఇళ్ల వద్దకు 4వేలు పంపిణీ చేయడం జరుగు తోందన్నారు. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డిఎస్సీకి తెర లేపారని, పేద వారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 100కుపైగా అన్నా క్యాంటీన్లు ఏర్పా టు చేసి పేదల పెన్నిది అయ్యారన్నారు. విజయవాడ వరద బాధజుతు లకు ప్రస్తుత ప్రభుత్వం ప్రతి ఇ ంటికి 25 కెజిల బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణీ చేసిందని, ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అమరావతికి 15వేల కోట్లుమంజూరు చేశా రని, పోలవరం నిర్మాణానికి 12,500 కోట్లు కేంద్రం అను మతి ఇచ్చిందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రా మిక పార్కులకు 25వేల కోట్ల పెట్టుబడులు, 75 వేల మంది యువతకు ఉపాధికి కేంద్రం ఆమోదించి ందన్నారు. వాట్సాప్ సందేశానికి స్పందించిన నారాలోకేష్ 25 మంది దివ్యా ంగ విద్యార్థుల మార్కుల మెమోల్లో మార్పులు చేసి ప్రతిష్టా త్మకమైన ఐఐటి, నీట్ ట్రిబుల్ ఐటిలో ప్రవేశాలకు చొరవ చూ పారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 3వ తేదిన స్వర్ణ గ్రామ పంచాయితీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయితీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి 4,500 కోట్ల విలువైన ఉపాధిహామీ పనులకు నిర్మాణాలను చేశారని, ఒకేరోజు సభలు నిర్వహిం చడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డు యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసిందని, ప్రజా వేదిక ప్రజా దర్బార్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ 50వేలకుపైగా అర్జీలు స్వీకరిం చారని, ఇంకా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఈ వంద రోజుల్లో పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# పల్లెకు పుట్టిన రోజు శుభాకాంక్షల వెల్లువ

**అనంతపురంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె ర ఘునాథరెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు**

**- మాజీ మంత్రి పల్లె జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు**

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు అనం తపురంలో ఘనంగా నిర్వహించారు. అనంత పురం నగరం ఓలని బస్టాండ్ సమీఎంలోని పల్లె నివాసానికి ఉదయం నుంచే విషెస్ చెప్పడానికి భారీగా తరలి వచ్చారు. అనంతపురం, సత్యసాయి జి ల్లాల వ్యాప్తంగా ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, అధికా రులు, అనధికారులు, పలువురు జిల్లా వ్యాప్తంగా అన్ని పాత్రికేయులు భారీగా తరలివచ్చారు. పుట్టపర్తి నియో జకవర్గం ఓడి చెరువు, అమడగూరు, నల్లమాడ, బుక్క పట్న ం, కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చి జన్మ దినం సందర్భంగా మాజీ మంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే పల్లె సింధూ రరెడ్డి, పివికెకె ఇంజి నీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డి కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకా ంక్షలు తెలియజేశారు. రామ్‌గనర్‌లో ఉన్న మాజీ మంత్రి వియ్యంకుడు కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి ఆయన సతీమణి సౌభాగ్య రాణిలు పల్లె రఘునాథరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రికి విద్యుత్, రెవెన్యూ పిఆర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, అటవీ, పంచాయితీ రాజ్ శాఖల వారు శుభాకాంక్షలు తెలియ జేశారు. వీరితోపాటు కళా ాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, బండి రమేష్‌బాబు, కళాశాలలోని పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పల్లె పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి తినిపిస్తున్న దృశ్యాలు

# డ్వామా ఇన్‌చార్జ్ పిడిగా పి.వియలక్ష్మి - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అనంపతురం జిల్లా డ్వామా పిడి ఇన్‌చార్జ్‌గా పి.విజయలక్ష్మిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న పిడి వేణుగోపాల్‌రెడ్డిని మాతృశాఖకు బదిలీ చేస్తూ గత వారంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో డ్వామా జిల్లా కార్యా లయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పని చేస్తున్న సీనియర్ డిఎల్‌డిఓ పి.విజయలక్ష్మిని ఇన్‌చార్జ్ పిడిగా నియమించడంతో ఆ శాఖలో అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు.

ఏపిడిలు సుధాకర్‌రెడ్డి, శైలజాలలో ఒకరికి ఇన్‌చార్జ్ పిడి బాధ్యతలు అప్పగిస్తారని ఆ శాఖ ఉద్యోగులు అందరూ భావించారు. అయితే ఆ శాఖలో పని చేస్తున్న డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు వివరాలను సీని యారిటీ ప్రకారం వివరాలు తెప్పించుకున్న తర్వాత అందులో సీనియర్ అయిన ఏఓకు ఇన్‌చార్జ్ పిడిగా బాధ్యతలు అప్పగి స్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌చార్జ్ పిడి గతంలో మెప్మా పిడిగా, ఐసిడిఎస్ పిడిగా బా గా అడ్మినిస్ట్రే షన్ నిర్వహించి జిల్లా అధికారు లతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కరోనా సమయంలో కూడా మంచి సేవలు అందించి జిల్లా అధికారుల మన్ననలను పొందారు.

నూతన ఇన్ చార్జ్ పిడి జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌చార్జ్ పిడిని ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇన్‌చార్జ్ పిడి పి.విజయలక్ష్మి

# బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్‌కు టిడిపి మాజీ కార్పోరేటర్లు సన్మానం

**- నూతన మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు స్వాగతం**

మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం నగర మున్సిపల్ కమిషనర్ పని చేస్తూ ఇటీవల ప్రమోషన్ మీద విజయవాడకు బదిలీ అయిన ఎంవివిఎస్ మూర్తిని అనంతపురం టిడ ిపి మాజీ కార్పోరేటర్లు శాలువా కప్పి పూల బొకేతో ఘనంగా సన్మానించా రు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ.. అనంతపురం నగరా భివృద్ధికి అనేక విధాలుగా తమ వంతు పాత్ర నిర్వహించారని కొనియాడా రు. అనంతరం అనంతపురం నగర మున్సిపల్ కమిషనర్‌గా బాధ్య తలు చేపడుతున్న నాగరాజుకి కూడా ఘనంగా పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. నగరాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు సరిపూటి రమణ, రంగాచారి, సీ సాల శీనా, కృష్ణకుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్, టిడిపి సీని యర్ నాయకులు నారాయణస్వామి యాదవ్, మణికంఠ బాబు రాజు, కాకర్ల ఆదినారాయణ, టైలర్ శీనా రాజుకు డిస్ ప్రకాష్, సరిపూటి శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జననన్న కాలనీలకు పేర్లు తొలగించాలనుకోవడం సరైందికాదు

**- ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన సర్పంచులపై కక్ష సాధింపులు దారుణం - ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి - ఉరవకొండ పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం**

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ఎన్నికల హామీలు అమలు చేయమంటే టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేరును ఆయన నిర్మించిన జననన్న కాలనీలకు తొలగించాలనుకోవడం సరైందికాదని దీన్ని ప్రజలు ఎంతమాత్రమూ సహించరని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సాంసీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం అనంతపురంలోని తన నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించి తాజా పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూట మి ప్రభుత్వం అధికారంలోకివచ్చి 100 రోజులు పూర్తి అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీను అమలు చేయలేదని విమర్శి ంచారు. ఉరవకొండ పట్టణంలో 2014-19 సంవత్సరంలో పేదలకు ఇళ్లు నిర్మించకుండా టీడీపీ ప్రభుత్వం ఇళ్లపట్టాలపై 14 సర్వే నంబర్లువేసి హద్దు లు సైతం చూపకుండా మోసం చేసిందన్నారు.

దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పట్టణ ంలో పేదలకు ఇంటిస్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మిం చాలని దాదాపు 100 ఎకరాల భూమిని కొనగోలు చేశారన్నారు. వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకివచ్చి వై.ఎస్.జగన ్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ప్రజలకు కొత్త పట్టాలు ఇచ్చి హద్దులు చూపి ఇంటి నిర్మాణాలు చేపట్టి కాలనీల్లో తాగునీరు. వీధి దీపాలు, డ్రైనేజీలు, రోడ్ల సౌకర్యాలను కల్పించారన్నారు. ఇందుకోసం వందలు, వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి పేదల సొంతింటి కలను సాకారం చేశారన్నారు. అయితే కాలనీలకు నేడు జననన్న పేరు తొలగించి టీడీపీ ఎమ్మె ల్యే పయా ్యవుల కేశవ్ పేరు పెట్టాలని ఆ పార్టీ నాయ కులు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం సరైంది కాదని దీన్ని ప్రజలు హర్షించరన్నారు. వైఎస్సా ర్‌సీపీ మద్దతుదా రులైన సర్పంచులపై కక్ష సాధింపులకు దిగుతున్నారని, లేనిపోని ఆరోప ణలు చేస్తూ అధికార బలంతో వేదింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఎక్కువ మంది దళిత, గిరిజన సామాజిక వర్గాలకు చెందిన సర్పంచులపై ఒత్తిడులు, వేదింపులు అధికమయ్యాయని వీటిని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటామన్నారు. పట్టణంలోని వైఎస్సా ర్‌సీపీ సానుభూ తిపరులైన కొందరు వ్యాపారులు, విద్యాసంస్థల నిర్వాహకులపై దౌర్జన్యాలకు దిగుతు న్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత ్వం రాష్ట్రంలో సీబీఎస్‌సీ సిలబస్‌ను అమలు చేయకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు తీసుకొచ్చి 700 మెడికల్ సీట్లు అదనంగా తీసుకురా వడానికి కృషి చేస్తే నేటి ప్రభుత్వం దాన్ని కొనసాగించలేకపోత ోందన్నారు. ఈ సమావేశంలో మేజర్ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీ టీసీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వైఎ స్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి

# పోలీసుల అదుపులో అంతరాష్ట్ర వాహనాల దొంగల ముఠా..!

**- ఉరవకొండలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టిచ్చిన స్థానికులు - వివిధ సామాగ్రితో కలిగివున్న కర్నాటకు చెందిన సుమో వాహనం స్వాధీనం - చోరీలు అరికట్టాలని పోలీసులకు విన్నవించిన లారీ, ఐచర్ ఓనర్స్ అసోసియేషన్**

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అంతరాష్ట్ర వాహనాల దొంగల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దొంగల ముఠా గత నాలుగు రోజులుగా ఉరవకొండ పరిసర ప్రాంతాల్లో సుమో వాహనంలో అనుమానాస్పదంగా తిరు గుతుండగా స్థానికంగా ఒక మెకానిక్ వారిని పసిగట్టి మరికొందరితో కలిసి బుధవారం పోలీసులకు పట్టిచ్చినట్లు సమాచారం. ముఠా లోని ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉండగా పురు షులను పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. వారు తిరుగు తున్న సుమో వాహనం సైతం దొంగలించినదేనని అది విడపన కల్లుమం డలం ఆర్.కొట్టాలకు చెందిన వ్యక్తిదని తోర్నగల్‌లో బాడుగకు పెట్టగా దొంగలిం చినట్లు సమాచారం. సదరు వాహనం యజమానికి పోలీసులు సమాచారం అందించినట్లు తెలిసింది. ఉరవకొండ పట్టణంలో దాదాపు 6 నెలల క్రితం ఒక టిప్పర్‌ను కూడా సదరు ముఠాయే దొంగలించినట్లు నిర్ధారణ అయిందని సమాచారం. అయితే టిప్పర్‌కు బదులు పంచాయతీ చేసి 3 లక్షలు పరిహారం కూడా కట్టిచినట్లు తెలిసింది. కాగా దొంగల ముఠాపై 10 వాహనాల దొంగతనాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు సమాచారం. అయితే తాజాగా వారు ఎక్కడెక్కడ వాహనాలను దొంగలించింది, ఎవరెవరికి విక్రయించి సొమ్ము చేసుకుందన్న విషయాలపై పోలీసులు కూపీ లాగే పనిలో నిమగ్నమయ్యారు. దొంగల ముఠాలోని వారందరూ ఉరవకొండకు చెందిన వారేనని గత 10 సంవత్సరాల క్రింద తోర్నగల్‌కు వెళ్లి అక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. అందులో ఒక వ్యక్తి ఉరవకొండకు సమీపంలోని ఒక గ్రామంలో వివాహం చేసుకొని అక్కడి నుండే వాహనాల దొంగతలాలపై పతక రచన చేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా పోలీసుల అదుపులో దొంగల ముఠా ఉందన్న సమాచారంతో బుధవారం రాత్రి ఉరవకొండ లారీ, ఐచర్ ఓనర్స్ అసోసియేషన్ వాహనాల దొంగతనాలకు అరికట్టాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ సురేష్‌బాబుకు వినతిపత్రం అందజేసింది. వాహనాల దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తాము జీవనోపాధులు కోల్పోవాల్సి వస్తుందని విన్నవించారు.

పోలీసుల అదుపులోవున్న వాహనాల దొంగలు

వారి నుండి స్వాధీనం కర్నాటకకు చెందిన సుమో వాహనం

# పల్లె రఘునాథరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

అమడగూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి అమడగూరు మండల తేదేపా నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. పల్లె రఘునాథరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కన్వీనర్, సీనియర్ నాయకులు మాజీ జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, బూత్ కన్వీనర్లు, కమిటీ మెంబర్లు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కార్యాలయానికి తరలివెళ్లి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ కృష్ణమూర్తి, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు దేవర శ్యాంబాబునాయుడు, రామచంద్రారెడ్డి, రామానాయక్, నంజప్ప, బోడెప్ప అలియాస్ వెంకట రమణ, నాగేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కిష్టప్ప, రాజారెడ్డి, కుమార్‌రెడ్డి, టైలర్ రమణ, మాజీ ఎంపిపిలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, బూత్ కన్వీనర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, ఫీల్డ్ అసిస్టెం ట్లు, డీలర్లు ప్రసాద్, రెడ్డప, రాజారెడ్డి, లక్ష్మినర్సురెడ్డి, తూమిలర్‌రెడ్డి, ఈశ్వ రప్ప, మహబూబ్‌బాష, శంకర్‌నాయుడు, అంజి, చంద్ర, జవకుల ఆది, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పల్లె రఘునాథరెడ్డికి స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

పల్లె రఘునాథరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మండల నాయకులు

# కలెక్టర్, జెసిలను మర్యాదపూర్వకంగా కలసి అదనపు ఎస్‌పి

జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్‌కు మొక్కను అందిస్తున్న జిల్లా అదనపు ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు

పుట్టపర్తి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

ఇటీవల శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన ఆర్ల శ్రీనివాసులు బుధవారం జిల్లా కలెక్టర్‌కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పూలమొక్కలు అందించి తనను తాను పరిచయం చేసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, సంయుక్త కలెక్టర్లు ఆయనను అభినందించారు.

## టిసిసి ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు లోయర్, హయర్ పరీక్షల ఫలితాలు ఈ నెల 17వ తేది విడుదల అయినట్లు డిఈఓ బి.వరలక్ష్మి, ఏసి గోవిందనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల ఫలితాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. కావున అభ్యర్థులకు సంబంధించిన పాస్ సర్టిఫికెట్లు అమరావతిలోని డీజీఈ కార్యాలయం నుంచి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిన వెంటనే పత్రిక ప్రకటన ద్వారా సమాచారం తెలియజేస్తామన్నారు.

## హాస్టల్స్‌లో మినీ లైబ్రేరీలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

జిల్లాలోని 55 బిసి హాస్టల్స్‌లో 7,200 మందికిపైగా విద్యార్థులు చదువుతున్నారని, ఈ విద్యార్థుల్లో విద్య వికాసం, లోకజ్ఞానం పెంపొందించడానికి మినీ లైబ్రేరీలు ఏర్పాటు చేస్తునా ్నమని, కావున విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను విరాళంగా అందజేయాలని బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విరాళాలను జిల్లా కేంద్రంలో రుద్రంపేటలో ఉన్న బిసి సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో అందజేయాలన్నారు. దాతలు ఇచ్చే పుస్తక జ్ఞాన సంపద పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# ఐటి శాఖ మంత్రి నారాలోకేష్‌కి చెక్ అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

నారాలోకేష్‌కు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

విజయవాడ వరద బాధి తుల సహాయార్థం ముఖ్య మంత్రి సహాయ నిధికి నియో జకవర్గం పరిధిలోని బుక్క రాయసముద్రం మండల కేంద్రంలోని జన చైతన్య నగర్ కాలనీ ప్రజలు ఇచ్చిన చెక్‌ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కి శింగనమల నియోజక వర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణ ిశ్రీ అందజే శారు. బుధవారం మంగళగిరిలో సిఆర్డిఏ కన్వెన్షన్‌లో ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యేలు, యంపిల సమావేశం తర్వాత మంత్రి నారాలోకేష్‌తో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కలిశారు. ఈసందర్భంగా మంత్రి నారాలోకేష్ మాట్లాడు తూ.. బాధితుల సహాయార్థం చేయుత నందించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.